

3 లో

అక్రమ మట్టి రవాణా అరికట్టండి

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 25 మార్చి, 2024 | పేజీలు : 04

# వైభవంగా యోగా నృసింహుడి తెప్పోత్సవం, డోలోత్సవం

**ప్రజాపక్షం / ధర్మపురి :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురిలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నృసింహస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన శ్రీ యోగానంద (పాత) నృసింహుడి తెప్పోత్సవం, డోలోత్సవ కార్యక్రమాలు మహావైభవంగా జరిగాయి. ఏటా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలలో ప్రధాన వేడుకలైన డోలోత్సవం, తెప్పోత్సవంలో మొదటి దైన శ్రీయోగా నరసింహుడి జలవిహారానికి ముందు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, సభ్యుల పర్యవేక్షణలో దేవస్థాన యాజ్ఞకులు కందాలై పురుషోత్తమాచార్య, ఆస్థాన వేదపండితులు బొజ్జరమేష్ శర్మల ఆధ్వర్యంలోని అర్చకులు ఆదివారం ఉదయం నుంచి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పాల్గొన్నారు. పగలు 4గం.లకు శ్రీయోగానంద ఆలయం నుంచి వేద మంత్రాలతో, మంగళవాయిద్యాలతో భక్త జనం తోడురాగా, స్వామి వారి ఉ త్సవమూర్తుల సేవలను బ్రహ్మపుష్కరిణి (కోనేరు) కి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అప్పటికే సిద్ధంగా ఉన్న హంసవాహన బల్లకట్టుపై స్వామిని ఆసీనులు చేయించి కోనేటి నీటిపై 5 ప్రదక్షణలతో వైభవంగా తెప్పోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కోనేరు లోని నాలుగువైపుల వేలాధి మంది భక్తులు భక్తి శ్రద్ధలతో గోవిందా.. గోవిందా నామస్మరణ చేస్తూ స్వామివారిపై కుంకుమ, బుక్కాగులాలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు. ప్రదక్షణల అనంతరం బ్రహ్మపుష్కరిణి మధ్య భాగంలో ఉన్న బోగమంటపంలోని ఊయలలో స్వామిని కూర్చోపెట్టి వైభవంగా డోలోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు జయజయధ్వనాల మధ్య ఉత్తర ద్వారం గుండా వెళ్లి కట్నకానుకలు సమర్పించి దర్శనలు చేసుకున్నారు.సాయంత్రం 4 నుండి 9 గంటలవరకు జరిగిన ఈ వేడుకను క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వేలాదిగా హాజరైన సుదూర ప్రాంత భక్తులు సంతృప్తిగా తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ డోలోత్సవ కార్యక్రమానికి సుమారు 50 వేల మంది భక్తులు హాజరయ్యారు. క్షేత్రంలోని ఇరుకైన రోడ్డులో దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు భక్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అంతకుముందు ప్రధానాలయంలో గండదీపం, వల్లుబండ, కోడెమొక్కులు తల నీలాలు, పట్టెనామాలు, కోరమీసాలు, తదితర మొక్కులను భక్తులు చెల్లించుకున్నారు. పెరిగిన భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్మూర్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, ఆసిఫాబాద్, మంచిర్యాల, తదితర డిపోలనుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడిపారు. ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ లు ప్రత్యేక పోలీస్ సిబ్బంది తో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పురపాలక సంఘం పక్షాన సిబ్బందితో కమిషనర్ ఎం.శ్రీనివాసరెడ్డి పారిశుద్ధ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్,కమిటీ సభ్యులు ముత్తినేని మల్లేశం,బాధినేని సత్యనారాయణ, రాందేని మొగిలి, దాసరి పురుషోత్తం, ఎదులాపురం మహేందర్, రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్, పసుపునూటి శ్రీకాంత్, మాదాసు మల్లేష్, లసెట్టి సుజాత, కొమురెల్లి పవన్ కుమార్, నేదుమూరి శ్రీధర్, మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజు, జె.సుముఖ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కదిలి ఆలయంలో మంత్రి సీతక్క పూజలు

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండలంలోని సుప్రసిద్ధ కదిలి శ్రీ మాతన్నపూర్ణ పాపారేశ్వరుడిని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పాపాహారేశ్వరుడికి మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు జరిపారు.తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ ప్రాశస్త్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో డీసీసీ అధ్యక్షులు ఎంపీ టికెట్ ఆశావాహులు అత్రం సుగుణ, ఆత్రం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.







## ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్



**ప్రజాపక్షం /రామగిరి :** రాష్ట్ర ఐటి& పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన మొల్లు శ్రేయాస్ కు 2,50,000 ఎల్ఓసి ఆదివారం ఇప్పించడం జరిగింది.రామగిరి మండలము నాగేపల్లి గ్రామానికి చెందిన మొల్లు శ్రేయాస్ కు న్యూరో సర్జన్ సమస్యకి సంబంధించిన( 2,50,000 ఎల్ఓసి) నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.2,50,000 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## కాంగ్రెస్‌లో చేరికలు

**ప్రజాపక్షం/చింతలమానేపల్లి/పెంచికల్‌పేట్** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె షహీద్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికి న్యాయం జరుగుతుందనే నమ్మకంతో ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరడం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారికి గూడం గ్రామ ఎంపిటిసి అశోక్ రెడ్డి, మాజీ ఎంపిటిసి క్రమే దాసురు, జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్, సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ రావి శ్రీనివాస్‌లు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## పోలీసు కవాతు



డిఎస్‌పి సదయ్య

**ప్రజాపక్షం/ వాంకిడి** : లోక్ సభ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవటానికి వారిలో భరోసా కల్పించటానికి వాంకిడి మండల కేంద్రంలో పోలీసు కవాతును నిర్వహించినట్లు ఆసిఫాబాద్ డిఎస్‌పి సదయ్య పేర్కొన్నారు. 50 కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు ఆదివారం ఉదయం 10గంటలకు వాంకిడి మండల కేంద్రంలోని వీధుల గుండా కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ డిఎస్‌పి పంతటి సదయ్య మాట్లాడుతూ ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సిఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్, సిఆర్‌పిఎఫ్ కమాండెంట్, పోలీసులు పాల్గొన్నారు.

## మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులుగా మహమ్మద్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్,ఫెడరేషన్ కోశాధికారి, స్టాఫ్ రిపోర్టర్ ప్రెస్ మీడియా ఇంగ్లీష్ డైలీ,జిల్లా నిర్మల్ మొహమ్మద్ ముఖీయుద్దీన్ మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ జిల్లా నిర్మల్ సభ్యుడిగా నామినేట్ అయ్యారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రోసీడింగ్స్ జారీ చేశారు. కమిటీలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ నిర్మల్ చైర్మన్,ముగ్గురు సభ్యులు, డి.పి.ఆర్.ఓ నిర్మల్ సభ్య కార్యదర్శి ఉన్నారు. ఈ కమిటీ ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థుల ఖర్చులు, వార్తాపత్రికలు,టీవీ ఛానళ్లలో ప్రకటనలు,పెయిడ్ న్యూస్ తదితరులను పర్యవేక్షిస్తూ రోజు ఎన్నికల కమిషన్‌కు నివేదికసమర్పిస్తుంది. ఈ సందర్భంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.వసీం, ప్రధాన కార్యదర్శి అక్బర్ ఖాన్,టి యు డబల్ జే,ఐ జేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జర్నలిస్టులు కె.రవీందర్, వెంకగారి భూమయ్య, పి.సురేందర్, ఎ.నరేందర్, పి.పోశెట్టి, రామేశ్వర్‌లు అభినందించారు.

## ఫంక్షన్ హాల్స్‌లో చోరీలకు పాల్పడిన దొంగలు అరెస్ట్

### 154 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

### 12 సంవత్సరాల మైనర్ బాలుడితో దొంగతనం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి** : కరీంనగర్ పట్టణ సమీప ప్రాంతాలలో ఫంక్షన్‌హాల్స్ లక్ష్యంగా దొంగతనాలు చేసిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కరీంనగర్ ఖాన్‌పురకు చెందిన మహమ్మద్ రహీం బొమ్మకల్ ఫ్లైఓవర్ దగ్గరలోని అమ్మనిష్ సెంటర్ నందు జిమ్ ట్రైనర్‌గా పనిచేస్తున్నాడు. అట్టి సెంటర్‌కు ఈత నేర్చుకోవడానికి వెళ్లిన 12 సంవత్సరాల చిన్నబాలుడితో అతనికి పరిచయం ఏర్పడింది. ఇద్దరు తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సులువుగా సంపాదించాలని ఉద్దేశ్యంతో ఫంక్షన్ హాల్స్ నందు దొంగతనాలు చేయుటకు నిర్ణయించుకున్నారు. శుభాకార్యాలు జరిగే ఫంక్షన్‌హాల్స్ యొక్క సమాచారాన్ని రహీం తన స్నేహితుడైన ఆటోడ్రైవర్ మైసన్ బిన్ హదితో తెలుసుకుని అట్టి ఫంక్షన్‌హాల్స్‌కు రహీం, చిన్న బాలుడిని తన బైక్‌పై తీసుకుని వెళ్తాడు. రహీం బైక్‌పై బయటే ఉండగా చిన్న బాలుడు ఫంక్షన్‌హాలు లోపలికి వెళ్లి అజాగ్రత్తగా పెట్టినవారి హ్యాండ్ బ్యాగ్స్ నుంచి బంగారు ఆభరణాలు, నగదు దోచుకుని బయటకు వచ్చి రహీంతో కలిసి బైక్‌పై పారిపోయేవారు. అలా కరీంనగర్, బొమ్మకల్, అలుగునూర్, హుజురాబాద్‌లలోని పలు ఫంక్షన్స్‌హాల్‌నందు దొంగతనాలకు పాల్పడి బంగారు ఆభరణాలు, లాప్‌టాప్, డబ్బులు చోరీ చేశారు. అలా చోరీ చేసిన బంగారు ఆభరణాలలో కొన్నింటిని అమ్మడానికి గాను శనివారం వరంగల్‌కు చిన్నబాలుడు, మైసన్ బిన్‌హాదిలు కలిసి బైక్‌పై వెళ్తుండగా ఎల్‌ఎండి కాలనీ ఎస్సై బి.చేరాలు, సిబ్బందితో కలిసి వారిని పట్టుకుని అరెస్టు చేసారు. వారి నుంచి నాలుగు గ్రాముల బంగారు ఉంగరాలు, రెండు సెల్ ఫోన్లు ,ఒకలాప్ టాప్, మోటార్ సైకిల్‌ను స్వాధీన పరుచుకుని నిందితులిద్దరినీ జైలుకు పంపించారు. ఈ తర్వాత ముఖ్య నేరస్థుడైన మహ్మద్ రహీంను పట్టుకోవడానికి కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి టాస్క్‌ఫోర్స్ సిఐ రవీందర్, ఎస్‌బిఐ సృజన్ రెడ్డి, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, ఎల్‌ఎండి కాలనీ ఎస్సై చేరాలు ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేయగా ముఖ్య నిందితుడైన మహమ్మద్ రహీం దొంగిలించిన బంగారు సొత్తుతో ఎక్కడికైనా పారిపోదామని కరీంనగర్ బస్టాండుకు వస్తుండగా జిల్లా పరిషత్ కరీంనగర్ ఆఫీసు ముందు పోలీసులు పట్టుకున్నారు. అతడి దగ్గర నుంచి 150 గ్రాముల బంగారు ఆభరణాలను, రెండు సెల్‌ఫోన్లను స్వాధీన పరుచుకుని రిమాండ్‌కు తరలించారు. ముగ్గురు దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎల్‌ఎండి కాలనీ ఎస్సై బి.చేరాలు, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తిని, హెడ్ కానిస్టేబుల్ ఆజంనేయులు, కానిస్టేబుల్ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని కరీంనగర్ సిపి ప్రత్యేకంగా అభినందించారు.

## జిడిపిలో 5 శాతం నిధులు కేటాయించాలి




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** : ఫార్మా రంగంలోని ఔషధ ధరలను తగ్గించాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటెడ్ యూనియన్ నిర్మల్ జిల్లా శాఖ ఆవిర్భావ సభా సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆదివారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.విద్యాసాగర్,ఐఎంఎ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సంతోష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన.సురేష్ హాజరై నూతన కమిటీని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా టిఎంఆర్‌ఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి విద్యాసాగర్ మాట్లాడుతూ మెడికల్ సేల్స్ రిప్రంజెటేటివ్ యూనియన్ దేశభక్తి గత 60 సంవత్సరాలు నుండి సేల్స్ ప్రోడక్ట్ ఎంప్లాయిమెంట్ యూనియన్ గా ప్రజలకు సంబంధించిన నకిలీ నాచికం మందులను అరికట్టాలని మందులపై జిఎస్‌టి ను ఎత్తివేయాలని ఆన్లైన్ మందుల అమ్మకాలను నిషేదించాలని ప్రవర్తనంగా ఫార్మ కంపెనీలను పునరుద్దారించాలని, సమాజ హితం కోసం అనేక కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలియజేశారు.అనంతరం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీంగా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షునిగా బి.ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజశేఖర్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ప్రమోద్, శ్రావణ్ సందీప్, విజయ్ కాంత్, 8 మంది జిల్లా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## అర్టీసీ డిపో కండక్టర్, డ్రైవర్‌ల ప్రతిభకు ప్రశంస పత్రం అందజేత



డిపో మేనేజర్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** : నిర్మల్ డిపోకు చెందిన ఉద్యోగులు ఆదర్శంగా నిలిచినా వారికి డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి అభినందించారు.అనంతరం డ్యూటీ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన కండక్టర్, డ్రైవర్ లకు ప్రశంషా పత్రం నగదుతో రీజినల్ మేనేజర్ సాలోమన్ సత్కరించారు. డీజిల్ ఆదాచేసిన డ్రైవర్లు,డిపోకు అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లను అభినందించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎప్రిల్ నెల కీలకంగా పెళ్లీలు ఉన్నందున ప్రయాణికుల రద్దీ పెరుగుతుంది కావున మనం బస్సులు చాలా తిప్పవలసి ఉంటుందని ఎండలు విపరీతంగా ఉంటాయి కావున విశ్రాంతి తీసుకుని.బయట తినుబండారాలు తిని ఆరోగ్యం పాడుచేసుకోవద్దని.మీరు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుంది.ఎండ తీవ్రతను తట్టుకునేందుకు పాలు సూచలను పాటించాలని ఆయన కోరారు. అనంతరం దీర్ఘకాలంగా సిక్ లీవ్ లో ఉన్న డ్రైవర్,కండక్టర్లను పిలిపించి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ ఆర్.ఎం.ఓ. ప్రణీత్, డిప్యూటీ ఆర్.ఎం ఎమ్ ప్రవీణ్ కుమార్ డిపోమేనేజర్ ప్రతిమరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, నవీన్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్ష ఓట్ల మెజారిటీతో వంశీకృష్ణను గెలిపిస్తాం

**ప్రజాపక్షం/ జైపూర్** : పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్ధి గడ్డం వంశీని లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపిస్తాం అని, వంశీని అధిక మెజారిటీతో గెలిపించేందుకు పార్లమెంట్ యువత కృషి చేయాలని జైపూర్ మండల యువత అధ్యక్షుడు అసంపల్లి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపెల్లి పార్లమెంట్ స్థానాన్ని యువకుడైన వంశీకృష్ణకు కేటాయించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, వంశీకృష్ణను గెలిపించి కాంగ్రెస్ జెండాను పెద్దపెల్లి గడ్డమీద ఎగురవేస్తామని, లక్ష ఓట్ల మెజారిటీ సాధించి చరిత్ర సృష్టిస్తామని అన్నారు. వంశీకృష్ణ గెలుపును ప్రతి ఒక్క యువకుడు తమ గెలుపుగా భావించి ఒక సైనికుడిలా పని చేయాలని యువతకు పిలుపునిచ్చారు.

## గడప గడపకు కాంగ్రెస్ ప్రచార పత్రాలను అవిష్కరించిన :మంత్రి



**ప్రజాపక్షం/బైంసా** : పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యక్రతలు ప్రచారం ముమ్మరం చేయాలని ఇంచార్జ్ మంత్రి సీతక్క అన్నారు. ముధోల్ నియోజకవర్గంలో బైంసా లో కాంగ్రెస్ సమావేశం లో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరిరావు మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పాటిల్,విఠల్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ గడప గడప ప్రచార పత్రాలని నాయకులతో కలిసి విడుదల చేశారు.

## మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్** : 5న జగ్జీవన్ రామ్ జయంతి,11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి,14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహణకు జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు. చైర్మన్ గా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట్ల విజయ రమణారావు ఎన్నుకున్నామని ఉత్సవ కమిటీ కన్వీనర్ మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరి కైలాసం, దళిత సంఘ నాయకులు మాటూరి దుర్గయ్య తెలిపారు. ఎమ్మెల్యే విజయ రమణారావును ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బొంకూరి కైలాసం, ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్, కోదాటి రాజ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణా అరికట్టండి

### ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నా పట్టించుకోరా

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్** : ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదు.అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.యదేచ్చగా అధికారుల కళ్ళు గప్పి అక్రమంగా మట్టిని దోచుకెళ్తున్నరాని దానిని అరికట్టాల్సిన బాధ్యత సంభందిత అధికారులదేనని పెద్దపల్లి పట్టణం శాంతినగర్ కు చెందిన సాని కొమ్ము రాంరెడ్డి కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో అనేక ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరిస్తున్నారని, అధికారులకు పిర్యాదు చేసినా స్పందించడం లేదని వాపోయారు. పెద్దపల్లి, జూలపల్లి, ఎలిగేడు తదితర మండలాల్లో గుట్టు చప్పుడు కాకుండా మట్టిని తరలిస్తూ అక్రమార్కులు కోట్లకు పడగలెత్తుతున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తూ సొమ్ములు చేసుకుంటున్న అక్రమ మట్టి వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని మండిపడ్డారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి మట్టి దందాను అరికట్టాలని కోరారు.

## 2వ రోజు కొనసాగుతున్న లారీ అసోషియేషన్ నిరసన దీక్ష

**ప్రజాపక్షం/ కాగజ్ నగర్** : కాగజ్‌నగర్ పట్టణంలో లారీ అసోషియేషన్ అధ్యక్షులు వెన్న కిశోర్ చేపట్టిన నిరసన దీక్ష రెండవ రోజుకు చేరుకుంది. ఆదివారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్, సిర్పూర్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రావి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్ వారి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లారీ యాజమాన్యం న్యాయ పరమైన డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు మద్దతు ఉంటుందన్నారు.

## వరంగల్ పార్లమెంట్ టికెట్ పిడమర్తి రవికి కేటాయించాలి

**ప్రజాపక్షం/దిలావర్పూర్** : తెలంగాణ రాష్ట్ర సాధన కోరకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు విద్యార్థి దశ నుండి ప్రజా గొంతుకే నేత పిడమర్తి రవి అని ఆపద వస్తే నేనున్నాను అందరికీ ధైర్యం చెప్పే వ్యక్తి కి పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని నిర్మల్ జిల్లా మాదిగ జేఏసి అధ్యక్షులు దమ్మ మహేష్ డిమాండ్ చేశారు.గత ప్రభుత్వాలు మాదిగలకు అండగా ఉంటాయని చెప్పి మోసం చేయడం జరిగింది. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తాను అని చెప్పి కుటుంబ పాలన చేయడం, వ్యతిరేకించి పేదవారికి న్యాయం చేసే పార్టీ అని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది కాబట్టి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ పిడమర్తి రవికి వరంగల్ పార్లమెంటు టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.

## సిపిఐ సీనియర్ నాయకులు మల్లేశంను పరామర్శించిన కేకే



ప్రజాపక్షం/సిరిసిల్ల : సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సామల మల్లేశం గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి ఆదివారం తన స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తను త్వరగా కోలుకొని కార్మికుల సమస్యల పట్ల పోరాటం చేయాలని ఆకాంక్షించారు. సామల మల్లేశం గతంలో చేసిన పోరాటాలు గురించి చర్చించారు. ఆయన బివై నగర్ కార్మిక వాడల నిర్మాణంలో అలుపెరుగని పోరాటాలు చేశారని అదే క్రమంలో బీడీ కార్మికులు పవర్ లూమ్ కార్మికుల కోసం అహర్నిశలు నిస్వార్థ పోరాటాలు చేశారని ఆయన ఈరోజు అనారోగ్యంతో బాధపడడం సిరిసిల్ల కార్మిక వర్గానికి తీరని లోటని అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు టోనీ, నాయకులు వైద్య శివ ప్రసాద్, కోడం అరుణ,తదితరులు పాల్గొన్నారు.

## డా. పూర్ణ చందర్ వర్ధంతి వేడుకలు



ప్రజాపక్షం/సిరిసిల్ల : డాక్టర్ పూర్ణ చందర్ వర్ధంతి పురస్కరించుకొని అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, అభిమానులు కలిసి పాత బస్టాండ్ సిరిసిల్లలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 2000 సంవత్సరం మార్చ్ నెలలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారని, ఆయన చాలా గ్రామాలను, సిరిసిల్లలో కొన్ని వార్డులను దత్తత తీసుకొని ఉచిత సేవలు అందించిన మహానుభావుడని కొనియాడారు. ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు డాక్టర్ పేరు పై, సత్యసాయి సేవా సమితి బాలవికాస్ మరెన్నో కార్యక్రమాలు ఈ సంస్థ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, కన్వీనర్ అన్నదాస్ రాము, రవి మనిత తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను పూడ్చే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని వేంపల్లి వెంకట్రావుపేట పెద్ద చెరువును పట్టాల పేరుతో పూడ్చి వేస్తున్నారని అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ మండలాధ్యక్షుడు రొద్ద రాజు ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. సికం భూమిలో పట్టాలున్నాయంటూ చెరువులను కబ్జా చేస్తున్నారని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువు నిండుగా ఉన్నప్పుడు వదిలివేసి, మిగతా సమయంలో పంట పండించడానికి అనుగుణంగా ఉండే భూములను పూర్తిస్థాయిలో మొరంతో పూడ్చి కబ్జాలకు పాల్పడుతున్నారని వారిపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. చెరువులు పూడ్చి వేయడంతో మత్స్య శాఖ కార్మికులకు రోడ్డున పడే అవకాశం ఉందని దీనిపై మత్స్యశాఖ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ కు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికల పర్వం

* కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ప్రజాపక్షం/కోనరావుపేట : పార్లమెంట్ ఎన్నికల ముందు వేములవాడ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతుంది. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మెరుగు నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరవేని తిరుపతి, తాళ్లపల్లి ముత్తయ్య గౌడ్, సుమారు 200మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఓట్లతో గెలిచిన వారు ఎమ్మెల్యే పదవిని కేవలం వారి హోదాకు చిహ్నంగా వాడుకున్నారని, కానీ ఏనాడు కూడా ప్రజా సంక్షేమం గురించి ఆలోచించిన దాఖలాలు లేవన్నారు. దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజలకు కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రజా పాలనకు స్వీకారం చుట్టారని, దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. దానికి నిదర్శనమే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరందుకున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, ఇటీవల పార్టీలో చేరిన వారు పార్టీని బలోపేతం కోసం పని చేయాలని , కొత్త పాత అనే తారతమ్యం లేకుండా కరీంనగర్ పార్లమెంట్ స్థానం గెలుపు కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, తాళ్లపల్లి ప్రభాకర్, బొలగం కమలాకర్, అబ్దుల్ రషీద్, గొట్టె రుక్మిణి, చేపూరి గంగాధర్, చందనగిరి గోపాల్, బొర్ర రవీందర్, నాగుల్ల భూమేష్, బోయిన ఎల్లయ్య, సదానందం, మొహమ్మద్ అజీం పాల్గొన్నారు.

## భారతదేశం సర్వ మతాల సమ్మేళనం



ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ : ఆదివారం రోజున పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాల లో ముస్లిం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం సర్వ మతాల సమ్మేళనం అనీ, ఇక్కడ భిన్న సంస్కృతుల ప్రజలు నివసిస్తున్నారు అనీ, మనం అందరం ఇతర మత విశ్వాసాలను కూడా గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రంజాన్ పండగ అనేది ముస్లిం సమాజానికి గొప్ప పండగ అనీ, ఈ నెలలో ముస్లిం సోదరులు అందరూ 30 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షను ఆచరించడం గొప్ప విషయం అనీ, దీని ద్వారా పేదవారి ఆకలి, దప్పిక బాధలు అందరికీ తెలియాలనేదే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ పండగ ద్వారా పేదవారి కష్ట సుఖాలలో అందరూ పాలు పంచుకోవాలనే ఒక ఆశయంతో జకాత్ ఇవ్వటం అనేది ఒక సంప్రదాయంగా వస్తోంది అన్నారు. ఈ రంజాన్ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని మతాల సారం ఒక్కటే అని చాటి చెప్పేలా ఈ రోజు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రఁయుద్దీన్, రిజ్వాన్, నాసియా, విద్యార్థిని విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## శివ కల్యాణం ఉత్సవాలకు ముస్తాబవుతున్న రాజన్న ఆలయం



ప్రజాపక్షం/వేములవాడ : తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 27 బుధవారము శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం ప్రారంభం, 28న పాల్గొన బహుళ తదియ గురువారం శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అభిజిత్ లగ్న సుముహూర్తమున, 1050 నుండి 1255 నిమిషాల వరకు అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును. సాయంకాలం వీరశైవ జంగమ అర్చకులచే బలిహరణ కార్యక్రమం, 29 న ఏకాదశ రుద్ర కలశ స్థాపన, బలిహరణ, సాయంకాలం సదస్యము, బలిహరణ, 30న ఉదయం పరివారా దేవతార్చన, బలిహరణ, సాయంకాలం రథోత్సవము అనంతరము బలిహరణ కార్యక్రమం, 31న ఉదయము స్వామి వారికి ఏకాదశ వృద్ధాభిషేకము బలిహరణ, సాయంకాలం ఏకాదశామములు ఏకాంత సేవ నిర్వహించబడును. ఆదివారము వరకు (5) రోజుల పాటు శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి శివకళ్యాణోత్సవము నిర్వహించబడును. దేవాలయంలో కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్న ఈ ఐదు రోజులపాటు భక్తులకు సంబంధించిన అర్జిత సేవలు అభిషేకములు, అన్న పూజలు, కల్యాణోత్సవాలు, సత్యనారాయణ స్వామి వ్రతములు, చండీయాగము పల్లకి సేవ, పెద్దసేవలను నిలిపివేస్తున్నట్లు అదేవిధంగా 28 గురువారం రోజున ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కోడమొక్కులను నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పిట్టల భూమేష్ బిఎస్ పికి రాజీనామా




ప్రజాపక్షం/సిరిసిల్ల : బహుజన సమాజ్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ పిట్టల భూమేష్ ముదిరాజ్,సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు లింగంపల్లి మధుకర్, బహుజన సమాజ్ పార్టీకి రాజీనామా ప్రకటించి రాజీనామా లేఖను బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మంతాపురం బాలయ్య, అధ్యక్షులు మంద ప్రభాకర్ లకు పంపినట్టు ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన మహనీయుల పోరాటాలను తెలుసుకుని గత రెండున్నర దశాబ్దాల పాటు బహుజన సమాజ్ పార్టీ లో కొనసాగామని జాతీయ రాజకీయాల్లో బెహెన్జీ మాయావతి నాయకత్వంపై అపారమైన గౌరవం ఉందని రాష్ట్ర రాజకీయ పరిణామాల వలనే పార్టీని వీడాల్సి వస్తుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బహుజన వర్గాలైన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలను రాజకీయంగా సంఘటితం చేయడానికి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రత్యామ్నాయ పోరాటాన్ని నిర్మిస్తామని అన్నారు. బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దు రాజ్ కుమార్, జజ్జరి నర్సయ్య ముదిరాజ్,సామల వెంకన్న, మకుటం శ్రీనివాస్ ముదిరాజ్, ఎల్లారెడ్డిపేట మండల కోఆర్డినేటర్ గునిగంటి చిరంజీవి తదితరులు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు.

## అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండి..!



ప్రజాపక్షం/రామగిరి : అపోహాలు వీడి, మరణానంతరం నేత్ర దానం చేయడానికి అందరూ ముందుకు రావాలని కల్వచర్ల తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు, సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నూక రమేష్ పిలుపునిచ్చారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కురుమల్ల భూమయ్య అనే నిరుపేద కూలి ఈనెల 14న అనారోగ్యంతో మృతి చెందాడు. మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి కుటుంబ సభ్యులు భూమయ్య నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం కల్వచర్ల లో నేత్రదాత భూమయ్య సంస్మరణ సభను నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి భూమయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. మృతుని నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన భార్య లక్ష్మి , కుమారుడు, కోడలు కుమార్‌సింధు, కూతురు, అల్లుడు స్వరూపతిరుపతి, సోదరుడు రాజయ్య, అభినందిస్తూ, వారికి సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు.

## రంగుల హోలీని పర్యావరణహితంగా జరుపుకోండి

ప్రజాపక్షం/రామగిరి : రంగుల పండుగ హోలీని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉద్యోగులందరికీ ఆదివారం హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ అందరి జీవితాల్లోనూ ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. అలాగే మనకు మరియు పర్యావరణానికి హాని కలిగించే రసాయనిక రంగులు కాకుండా సహజసిద్ధమైన రంగులతో పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

## పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు

ప్రజాపక్షం/ముత్తారం : నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వేసిన మిషన్ భగీరథ (గ్రిడ్) ప్రధాన పైపులైను పగిలిపోవడంతో తాగునీరంతా వృధాగా పోతుంది పెద్దపల్లి జిల్లా మంథని మునిసిపాలిటీ పరిధిలోనిగంగాపురి గ్రామం నుండి ముత్తారం వైపు వేసిన మిషన్ భగీరథ ప్రధాన మిషన్ భగీరథ (గ్రిడ్డు) పైప్ లైన్ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు పగిలిపోవడంతో నీళ్లు వృధాగా పోతున్నాయి. వృధాగా పోతున్న నీటితో గంగాపురిలోని డ్రైనేజీలు మురుగు నీటితో నిండి పొంగిపొర్లుతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్ ను మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కానిస్టేబుల్ సమ్మయ్యను సన్మానించిన జడ్జి



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం పోలీస్ స్టేషన్ లో రైటర్ గా పని చేస్తున్న కానిస్టేబుల్ సమ్మయ్య ప్రస్తుతం ఇన్చార్జి కోర్టు పిసిగా పని చేస్తున్నారు. వివిధ కారణాలతో కేసుల పాలై కోర్టు చుట్టూ తిరుగుతున్న సంబంధిత కేసుల్లో ఎన్నో ఏళ్లుగా, నెలలుగా పేరుకుపోయిన కేసులు పరిష్కారం కోసం లోక్ అదాలత్ అనే కార్యక్రమాన్ని కోర్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముత్తారం మండల పరిధిలో ఉన్న పలు కేసుల బాధిత కుటుంబాలను లోక్ అదలత్ కార్యక్రమాలకు తీసుకువెళ్లి కేసులను రాజీ పడేందుకు తన వంతు పాత్ర పోషించిన కానిస్టేబుల్ సమ్మయ్య ప్రత్యేక చొరవ ఉత్తమ సేవలు లను గుర్తించి కోర్టు అధికారులు శనివారం మంథని కోర్టు ప్రాంగణంలో జడ్జి డి. గణేష్, లాయర్ల చేతుల మీదుగా ఉత్తమ సేవ అందించిన కానిస్టేబుల్ సమ్మయ్యను సన్మానించారు. కాగా జడ్జి చేతుల మీదుగా సన్మానం పొందిన కానిస్టేబుల్ సమ్మయ్య ను ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు, తోపాటు పోలీస్ సిబ్బంది అభినందించారు.